నమస్తే తెలంగాణ నిపుణ Guide to Excellence
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna

**థామస్, ఉబెర్ కప్**

ప్రపంచ బ్యాడ్మింటన్ థామస్ (పురుషులు), ఉబెర్ (మహిళలు) టోర్నమెంట్‌లో చైనా విజేతగా నిలిచింది. చైనాలోని చెంగ్డులో మే 5న జరిగిన ఫైనల్లో ఉబెర్ కప్‌లో చైనా మహిళల జట్టు (చెన్ యుఫె, చెన్ కింగ్ చెన్-జియా యిఫాన్, హి బింగ్ జియావో) ఇండోనేషియాను ఓడించి 16వ సారి టైటిల్‌ను సొంతం చేసుకుంది. థామస్ కప్‌లో పురుషుల చైనా జట్టు (షి యు కి, లియాంగ్-వాంగ్ చాంగ్, హి జి టింగ్-జియాంగ్) ఇండోనేషియాను ఓడించి 11వ సారి టైటిల్‌ను గెలుచుకుంది.

nipuna
Every Wednesday Free Supplement
07.
19 జూన్ 2024
పేజీలు 8

# నక్సల్‌బరి ఉద్యమ ఆవిర్భావానికి కారకులైన గిరిజన తెగ?

## తెలంగాణ ఉద్యమం - రాష్ట్ర ఆవిర్భావం

1. **స్టేట్‌మెంట్స్**
ఎ. ఉద్యోగ నియామకాల్లో జిల్లా యూనిట్, జోన్ యూనిట్, రాష్ట్ర యూనిట్ ఆధారంగా స్థానిక రిజర్వేషన్ పాటించి నియామకాలు జరగాల్సి ఉండగా ఈ యూనిట్ల స్థాయిని మార్చి స్థానిక రిజర్వేషన్లకు భంగం కలిగించే రీతిలో జోన్ 5, జోన్ 6 లలో నియామకాలు జరిగినట్లు గిర్‌గ్లానీ కమిటీ నివేదిక పేర్కొన్నది
బి. ఆంధ్ర ప్రాంతంలోని ఉద్యోగులు మరణిస్తే వారి కుటుంబ సభ్యులకు రాయలసీమలో కారుణ్య నియామకాలు జరిగినట్లు గిర్‌గ్లానీ కమిటీ నివేదిక పేర్కొన్నది
**సరైన సమాధానాన్ని గుర్తించండి?**
1) ఎ సరైనది, బి తప్పు
2) ఎ తప్పు, బి సరైనది
3) ఎ, బి తప్పు
4) ఎ, బి సరైనవి

2. **నక్సల్‌బరి ఉద్యమ ఆవిర్భావానికి కారకులైన గిరిజన తెగ?**
1) గోండ్ 2) సంతాల్
3) కుకి 4) గూర్ఖా

3. **కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియాను 1920 లో ఎంఎన్ రాయ్ తాష్కెంట్ నగరంలో స్థాపించాడు. తాష్కెంట్ నగరం ఏ దేశంలో ఉంది?**
1) కిర్గిజ్‌స్థాన్ 2) బెలుచిస్థాన్
3) అఫ్గానిస్థాన్ 4) ఉజ్బెకిస్థాన్

4. **కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్ట్-లెనినిస్ట్) పార్టీని 1969లో స్థాపించింది ఎవరు?**
1) తరిమెల నాగిరెడ్డి
2) చారుమజుందార్
3) ఎంఎన్ రాయ్
4) మహాశ్వేత్

5. **కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్ట్-లెనినిస్ట్) జనశక్తి పార్టీ నుంచి బయటకు వచ్చి మారోజు వీరన్న స్థాపించిన పార్టీ?**
1) కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (యునైటెడ్)
2) కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మావో)
3) కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ ఇండియా
4) కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ సోతిండియా

6. **ఉత్తర తెలంగాణలో నక్సలైట్ ఉద్యమ నేపథ్యంలో సిరిసిల్ల, జగిత్యాల తాలూకాలను కల్లోలిత ప్రాంతాలుగా ప్రకటించిన నాటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి?**
1) కాసు బ్రహ్మానంద రెడ్డి
2) మర్రి చెన్నారెడ్డి
3) దామోదరం సంజీవయ్య
4) పీవీ నర్సింహారావు

7. **ఏ జిల్లాకు చెందిన రాడికల్ విద్యార్థి సంఘాలు, యువజన సంఘాలు దాదాపు 250 గ్రామాల్లో 'గ్రామాలకు తరలిరండి' అనే క్యాంపెయిన్ ప్రోగ్రామ్‌ను నిర్వహించారు?**
1) కరీంనగర్ 2) వరంగల్
3) నల్లగొండ 4) ఆదిలాబాద్

8. **జతపర్చండి.**

| పుస్తకం పేరు | రచయిత |
|---|---|
| ఎ. వీర తెలంగాణ విప్లవ పోరాటం-గుణపాఠాలు | 1. చంద్ర పుల్లారెడ్డి |
| బి. భారత జనతా ప్రజాతంత్ర విప్లవం | 2. మాకినేని బసవపున్నయ్య |
| సి. మహత్తర వీరోచిత పోరాటం | 3. దేవులపల్లి వెంకటేశ్వరరావు |
| డి. తెలంగాణ సాయుధ పోరాటం-వాస్తవాలు | 4. పుచ్చలపల్లి సుందరయ్య |

1) ఎ-4, బి-1, సి-3, డి-2
2) ఎ-3, బి-4, సి-1, డి-2
3) ఎ-4, బి-3, సి-1, డి-2
4) ఎ-1, బి-2, సి-3, డి-4

9. **కేంద్ర ప్రభుత్వం 1977లో ఏర్పాటు చేసిన తార్కుండే కమిటీ ఏ అంశాన్ని విచారించడానికి సంబంధించింది?**
1) ఆంధ్రప్రదేశ్‌లో పౌర సంఘాలు చేసిన పోరాటాల వల్ల ప్రభుత్వానికి జరిగిన నష్టాన్ని అంచనావేయడం
2) జలగం వెంగళరావు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వల్ల ప్రభుత్వానికి జరిగిన నష్టాన్ని అంచనా వేయడానికి
3) ఎమర్జెన్సీ కాలంలో ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన భూటకపు ఎన్‌కౌంటర్లపై విచారణ జరపడం
4) ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పౌరసంఘాలను అణిచివేయడం వల్ల తలెత్తిన శాంతిభద్రతల సమస్యలను గుర్తించడానికి

10. **స్టేట్‌మెంట్స్**
ఎ. హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనం అయిన తర్వాత 1949లో జాగీర్దారీ రద్దు చట్టాన్ని, 1950లో హైదరాబాద్ కౌలుదారు వ్యవసాయ భూముల చట్టాన్ని రూపొందించారు
బి. పీవీ నర్సింహారావు ప్రభుత్వం 1971 లో ఆంధ్రప్రదేశ్ భూ సంస్కరణల చట్టాన్ని రూపొందించింది
**సరైన సమాధానాన్ని గుర్తించండి?**
1) ఎ సరైనది, బి తప్పు
2) ఎ తప్పు, బి సరైనది
3) ఎ, బి సరైనవి
4) ఎ, బి తప్పు

11. **ఇంద్రవెల్లి సంఘటన జరిగిన రోజు?**
1) 1983, ఏప్రిల్ 23
2) 1982, ఏప్రిల్ 22
3) 1981, ఏప్రిల్ 20
4) 1980, ఏప్రిల్ 20

12. **జతపర్చండి.**

| చట్టం | సంవత్సరం |
|---|---|
| ఎ. తెలంగాణ గిరిజన ప్రాంతాల నిబంధన | 1.1874 |
| బి. షెడ్యూల్డ్ ప్రాంతాల చట్టం | 2.1949 |
| సి. ఏజెన్సీ ప్రాంతాల ప్రయోజనాలు, భూ బదలాయింపు చట్టం | 3. 1959 |
| డి. షెడ్యూల్డ్ ప్రాంతాల భూ బదిలీ, నిబంధన | 4. 1917 |

1) ఎ-2, బి-1, సి-4, డి-3
2) ఎ-3, బి-2, సి-1, డి-4
3) ఎ-1, బి-4, సి-2, డి-3
4) ఎ-4, బి-3, సి-2, డి-1

13. **ఏ కమిటీ సిఫారసుల ఆధారంగా పెసా (పీఈఎస్ఏ) చట్టాన్ని 1996లో రూపొందించారు?**
1) దిలీప్‌సింగ్ భూరియా కమిటీ
2) సజ్జన్‌సింగ్ కమిటీ
3) మహాజన్ కమిటీ
4) రాకేష్ మోహన్ కమిటీ

14. **1 ఆఫ్ 70 చట్టం రాజ్యాంగబద్ధమే అని సుప్రీం కోర్టు ఏ కేసు విషయంలో తీర్పునిచ్చింది?**
1) మమతా వర్సెస్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
2) సమతా వర్సెస్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
3) సమతా వర్సెస్ భారత ప్రభుత్వం
4) మమతా వర్సెస్ భారత ప్రభుత్వం

15. **స్టేట్‌మెంట్స్**
ఎ. ఆంధ్రప్రదేశ్ రైతుకూలీ సంఘం ప్రథమ రాష్ట్ర మహాసభ 1981లో నెల్లూరులో రెండో రాష్ట్ర మహాసభ 1983లో కరీంనగర్‌లో జరిగింది
బి. సింగరేణి కార్మిక సమాఖ్య ఆధ్వర్యంలో సింగరేణి కార్మికులు 1981లో 56 రోజులు సమ్మె చేశారు
**సరైన సమాధానాన్ని గుర్తించండి?**
1) ఎ సరైనది, బి తప్పు
2) ఎ తప్పు, బి సరైనది
3) ఎ, బి తప్పు 4) ఎ, బి సరైనవి

16. **మావోయిస్టు కమ్యూనిస్టు సెంటర్ పీపుల్స్ వార్ పార్టీతో కలిసి ఏ సంవత్సరంలో సీపీఐ (మావోయిస్టు) పార్టీగా ఏర్పడింది?**
1) 2001 2) 2002
3) 2003 4) 2004

17. **తెలుగుదేశం పార్టీ ఆవిర్భావానికి ముందు 1978-83 మధ్యకాలంలో ముఖ్యమంత్రులుగా పని చేసిన వారు?**
1) మర్రి చెన్నారెడ్డి, టీ అంజయ్య, భవనం వెంకట్రాం, కోట్ల విజయభాస్కర్ రెడ్డి
2) జలగం వెంగళరావు, మర్రి చెన్నారెడ్డి, కోట్ల విజయభాస్కర్ రెడ్డి, టీ అంజయ్య
3) మర్రి చెన్నారెడ్డి, జలగం వెంగళరావు, భవనం వెంకట్రాం, కోట్ల విజయభాస్కర్ రెడ్డి
4) టీ అంజయ్య, మర్రి చెన్నారెడ్డి, దామోదరం సంజీవయ్య, కోట్ల విజయభాస్కర్ రెడ్డి

18. **1982లో ఆవిర్భవించిన తెలుగు దేశం పార్టీ 1983లో 292 స్థానాలకు జరిగిన శాసన సభ ఎన్నికల్లో ఆ పార్టీ సాధించిన సీట్ల సంఖ్య?**
1) 195, 40.6 శాతం
2) 202, 44.6 శాతం
3) 209, 45.2 శాతం
4) 212, 46.8 శాతం

19. **జతపర్చండి. (ప్రపంచ తెలుగు మహాసభలు)**

| | |
|---|---|
| ఎ. మొదటి మహాసభ | 1. 1981 |
| బి. రెండో మహాసభ | 2. 1975 |
| సి. మూడో మహాసభ | 3. 2012 |
| డి. నాలుగో మహాసభ | 4. 2017 |
| ఇ. ఐదో మహాసభ | 5. 1990 |

1) ఎ-1, బి-2, సి-3, డి-4, ఇ-5
2) ఎ-2, బి-5, సి-4, డి-1, ఇ-3
3) ఎ-2, బి-1, సి-5, డి-3, ఇ-4
4) ఎ-2, బి-4, సి-5, డి-3, ఇ-1

20. **1983లో అధికారంలోకి వచ్చిన తెలుగు దేశం ప్రభుత్వం రాజ్యాంగ నిబంధన 356 ప్రకారం ఎప్పుడు బర్తరఫ్ చేయబడింది?**
1) 1984, ఆగస్టు 2) 1984, సెప్టెంబర్
3) 1985, ఆగస్టు 4) 1985, సెప్టెంబర్

21. **తెలుగు దేశం ప్రభుత్వం 1983, ఫిబ్రవరిలో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును ఎన్ని సంవత్సరాల నుంచి ఎన్ని సంవత్సరాలకు తగ్గించింది?**
1) 58 నుంచి 56 2) 60 నుంచి 58
3) 61 నుంచి 58 4) 58 నుంచి 55

22. **స్టేట్‌మెంట్స్.**
ఎ. తెలుగు జాతి గౌరవం నినాదంతో అధికారంలోకి వచ్చిన తెలుగు దేశం పార్టీ తెలంగాణ అస్తిత్వాన్ని కనుమరుగు చేసే ప్రయత్నం చేయగా, తెలంగాణ అస్తిత్వాన్ని కాపాడే లక్ష్యంతో 1987లో ఆవిర్భవించిన తెలంగాణ ఇన్ఫర్మేషన్ ట్రస్ట్ 1988లో రిజిస్టర్డ్ సంస్థగా ఏర్పడింది
బి. 1990 తర్వాత ఆంధ్ర ప్రాంతంలో కుల అస్తిత్వ చైతన్యం దళిత ఉద్యమ రూపంలో వ్యక్తమవగా తెలంగాణలో ఉత్పత్తి కులాల అస్తిత్వ భావన ప్రాంతీయ అస్తిత్వ భావనతో మమేకం అయ్యింది
సరైన సమాధానాన్ని గుర్తించండి?
1) ఎ సరైనది, బి తప్పు
2) ఎ తప్పు, బి సరైనది
3) ఎ, బి సరైనవి 4) ఎ, బి తప్పు



23. **సరికాని అంశాన్ని గుర్తించండి.**
1) తెలుగు దేశం ప్రభుత్వం 1983లో తెలంగాణ ప్రాంతీయ బోర్డును రద్దు చేసింది
2) 1994లో తెలుగు దేశం ప్రభుత్వం నక్సలైట్లపై ఉన్న నిషేధాన్ని తొలగించింది
3) జలగం వెంగళరావు ప్రభుత్వం మొదలు పెట్టిన పోలీసు పరిష్కారం తెలుగు దేశం ప్రభుత్వం గ్రేహౌండ్స్ అనే ప్రత్యేక నక్సలైట్ అణిచివేత పోలీసు యంత్రాంగం ఏర్పడింది
4) కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించిన ప్రభుత్వ సారాయి దుకాణం (వారుని వాహిని) వ్యవస్థను తెలుగు దేశం ప్రభుత్వం రద్దు చేసింది

24. **తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం నేపథ్యంలో 1979లో గౌతం ఘోష్ దర్శకత్వంలో విడుదలైన సినిమా?**
1) సాయుధ పోరాటం 2) మా భూమి
3) విప్లవ శంఖం 4) మరో చరిత్ర

25. **భద్రం కొడుకో.. నా కొడుకో కొమురన్న దొర.. అనే పాటను రచించింది ఎవరు?**
1) గద్దర్ 2) సుద్దాల హనుమంతు
3) సుద్దాల అశోక్ 4) గూడ అంజయ్య

26. **జతపర్చండి.**

| పత్రిక | ఎడిటర్ |
|---|---|
| ఎ. ఆంధ్ర జనత | 1. దాసరి నారాయణరావు |
| బి. ఉదయం | 2. సోమసుందర్ మొదలియార్ |
| సి. దక్కన్ క్రానికల్ | 3. కేవీ రంగారెడ్డి, ఎం నర్సింగరావు |
| డి. రయ్యత్ | 4. బూర్గుల రామకృష్ణారావు |

1) ఎ-4, బి-3, సి-1, డి-2
2) ఎ-3, బి-4, సి-1, డి-2
3) ఎ-1, బి-2, సి-4, డి-3
4) ఎ-4, బి-1, సి-2, డి-3

27. **రాష్ట్రపతి ఉత్తర్వుల్లో ఉల్లంఘనలు, 610 జీవో అమలు తీరుపై అధ్యయనం చేయడానికి 2001లో ఏర్పాటు చేసిన హౌస్ కమిటీ చైర్‌పర్సన్?**
1) రేవూరి ప్రకాశ్‌రెడ్డి
2) యనమల రామకృష్ణుడు
3) టీ దేవేందర్ గౌడ్
4) ఎర్రం నాయుడు

28. **ఆంధ్రప్రదేశ్‌లో మొదటిసారి తెలంగాణ ప్రాంతం నుంచి ముఖ్యమంత్రిగా పని చేసిన పీవీ నర్సింహారావు పదవీకాలం?**
1) 1971, సెప్టెంబర్ 30 నుంచి 1973, జనవరి 10 వరకు
2) 1971, సెప్టెంబర్ 20 నుంచి 1973, జనవరి 20 వరకు
3) 1971, అక్టోబర్ 30 నుంచి 1973, జనవరి 30 వరకు
4) 1971, డిసెంబర్ 30 నుంచి 1973, జనవరి 10 వరకు

29. **ఆంధ్రప్రదేశ్‌కు ముఖ్యమంత్రులుగా పని చేసిన వారిలో ఎక్కువ మంది ఏ ప్రాంతానికి చెందినవారు?**
1) ఉత్తరాంధ్ర 2) కోస్తాంధ్ర
3) రాయలసీమ 4) తెలంగాణ

30. **మొదట ఎక్కడ నెలకొల్పిన జేఎన్‌టీయూని హైదరాబాద్‌కు తరలించారు?**
1) కరీంనగర్ 2) వరంగల్
3) మహబూబ్‌నగర్
4) నల్లగొండ

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1-1, | 2-2, | 3-4, | 4-2, |
| 5-3, | 6-2, | 7-2, | 8-3, |
| 9-3, | 10-1, | 11-3, | 12-1, |
| 13-1, | 14-2, | 15-4, | 16-4, |
| 17-1, | 18-2, | 19-3, | 20-1, |
| 21-1, | 22-3, | 23-4, | 24-2, |
| 25-4, | 26-4, | 27-1, | 28-1, |
| 29-3 | 30-2. | | |

**నూతనకంటి వెంకట్**
పోటీ పరీక్షల నిపుణులు
ఆర్గనైజింగ్ సెక్రటరీ
గ్రూప్-1 అధికారుల సంఘం
9849186827